ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 06.08.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

- కర్తవ్య భవన్ అనేది బహుళ మంత్రిత్వ శాఖలు, విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా పాలనను మెరుగుపరచడానికి రూపొందించిన అత్యాధునిక సౌకర్యమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

- బీహార్ లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా, ఇతర అంశాలపై పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్ష పార్టీలు అంతరాయం కలిగించడంతో లోక్ సభ, రాజ్యసభ రేపటికి వాయిదా పడ్డాయి.

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు న్యూఢిల్లీలో జరిగే 11వ జాతీయ చేనేత దినోత్స వేడుకలకు అధ్యక్షత వహిస్తారు.

- అశ్లీల కంటెంట్ ను ప్రదర్శించినందుకు 43 OTT ప్లాట్ ఫామ్ లను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**PM-KARTAVYA BHAVAN**

కర్తవ్య భవన్ అనేది బహుళ మంత్రిత్వ శాఖలు, విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా పాలనను మెరుగుపరచడానికి రూపొందించబడిన అత్యాధునిక సౌకర్యమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ మోదీ... ఆగస్టు - విప్లవ మాసం అని, ఆగస్టు 15కి ముందు, దేశం ఆధునిక భారతదేశ నిర్మాణానికి సంబంధించిన చారిత్రక మైలురాళ్ల శ్రేణిని చూస్తోందని

అన్నారు. ఇటీవల ప్రారంభించిన కొత్త భవనాలు కేవలం సాధారణ మౌలిక సదుపాయాలు కాదని, ఇవి వికసిత్ భారత్ విధానాలను రూపొందించే భవనాలని అన్నారు.

ఇది పూర్తయిన మొదటి కర్తవ్య భవన్ మాత్రమేనని, ఇంకా అనేక కర్తవ్య భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యాలయాల వల్ల ఉద్యోగులకు మెరుగైన పని వాతావరణం, సౌలభ్యం ఏర్పడుతుందని అన్నారు. అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, మొత్తం పని ఉత్పత్తి పెరుగుతుందని, ప్రభుత్వం ప్రస్తుతం అద్దెకు ఖర్చు చేస్తున్న 1,500 కోట్ల రూపాయలు కూడా ఆదా అవుతున్నాయని ప్రధానమంత్రి అన్నారు. చాలా చర్చల తర్వాత ఈ భవనానికి 'కర్తవ్య భవన్' పేరు పెట్టారని, ఈ పేరు దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రాథమిక విలువలను సూచిస్తుందని మోదీ చెప్పారు.

**NSD**

**EVE-PAR-ADJOURN**

బీహార్ లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా, ఇతర అంశాలపై పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్ష పార్టీలు అంతరాయం కలిగించడంతో లోక్ సభ, రాజ్యసభ రేపటికి వాయిదా పడ్డాయి. రెండవ వాయిదా తర్వాత లోక్ సభ మధ్యాహ్నం 2 గంటలకు సమావేశమైనప్పుడు ప్రతిపక్ష పార్టీలు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేస్తూ SIR అంశంపై చర్చించాలని డిమాండ్ చేశాయి. రాజ్యాంగం, పార్లమెంటరీ విధానాలు, నియమాల ప్రకారం ప్రతి అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేయడంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు అసంతృప్తి వ్యక్తం చేశారు. SIR అంశం సుప్రీంకోర్టులో సబ్ జ్యుడిషియల్ పరిధిలో ఉందని, దానిపై సభలో చర్చించలేమని అంటూ SIR అంశాన్ని పార్లమెంట్ లో చర్చించడం అంటే నియమాలు, సాంప్రదాయాలు ఉల్లంఘించడమేనని అన్నారు. ఎన్నికల సంఘం వంటి స్వయం ప్రతిపత్తి సంస్థల పనితీరుపై చర్చ నిర్వహించలేమని, నిబంధనలు స్పష్టంగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమైన బిల్లులు

ఆమోదం పొందే అవకాశం ఉన్నందున సభను కొనసాగించనివ్వాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ గందరగోళం మధ్యే ఓడరేవు, షిప్పింగ్ మంత్రి సర్బానంద్ సోనోవాల్ ప్రతిపాదించిన మర్చంట్ షిప్పింగ్ సవరణ బిల్లు 2024 సభ ఆమోదించింది. గందరగోళం కొనసాగడంతో ప్రిసైడింగ్ అధికారి సభను వాయిదా రేపటికి వాయిదా వేశారు.

రాజ్యసభలో కూడా ఇటువంటి దృశ్యాలే కనిపించాయి. మొదట వాయిదా తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు సభ సమావేశమైనప్పుడు బీహార్ లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా, ఇతర అంశాలపై ప్రతిపక్ష పార్టీలు సభలో గందరగోళం సృష్టించాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి మణిపూర్ రాష్ట్రానికి అంచనా వేసిన రసీదులు, వ్యయాల ప్రకటనను సమర్పించారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే – నియమాలు అందరికి సమానంగా ఉండాలని చెబుతూ... పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంశాన్ని లేవనెత్తారు. బదులుగా బిజెపి నాయకుడు జెపి నడ్డా మాట్లాడుతూ... సభను అంతరాయం కలిగించే వారికి పాయింట్ ఆఫ్ ఆర్డర్ ను లేవనెత్తే హక్కు లేదన్నారు. తర్వాత సభ – సముద్ర సరుకు రవాణ బిల్లు 2025 ను ఆమోదించింది. గందరగోళం మధ్య అధ్యక్షులు సభను వాయిదా వేశారు.

**NSD**

## BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**PREZ-HANDLOOM DAY**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు న్యూఢిల్లీలో జరిగే 11వ జాతీయ చేనేత దినోత్స వేడుకలకు అధ్యక్షత వహిస్తారు. జౌళీ మంత్రిత్వ శాఖ నిర్వహించే ఈ కార్యక్రమం భారత చేనేత రంగాన్ని

దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, సాంస్కృతిక గుర్తింపును గౌరవించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. కేంద్ర జౌళీ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, ఆ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరిటా, కార్యదర్శి నీలమ్ షమిరావ్ తో పాటు దేశ వ్యాప్తం నుంచి 650 మంది - చేనేత కార్మికులు, విదేశీ కొనుగోలుదారులు, ప్రముఖ వ్యక్తులు, ఎగుమతిదారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు.

**NSD**

**LS-VAISHNAW OTT**

అశ్లీల కంటెంట్ ను ప్రదర్శించినందుకు 43 OTT ప్లాట్ ఫామ్ లను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. లోక్ సభ లో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో మంత్రి OTT ప్లాట్ ఫామ్ లపై హానికరమైన కంటెంట్ల ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నియమాలు 2021 ని అమలులోకి తీసుకొచ్చిందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం OTT ప్లాట్ ఫామ్ లు – చట్టం ద్వారా నిషేధించబడిన ఏదైనా కంటెంట్ ను ప్రసారం చేయకూడదని అన్నారు.

**NSD**

**IMD WEATHER**

ఉత్తరాఖండ్ లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అక్కడ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కేరళ, ఉత్తర కర్ణాటక, గోవా, మధ్య మహారాష్ట్రల్లో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ఆయా రాష్ట్రాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు ఐఎండి సీనియర్ శాస్త్రవేత్త జెనామని తెలిపారు.

**బైట్ .. జెనామని**

**NSD**

**INDIAN ARMY-UTTARKASHI**

ఉత్తరాఖండ్ లోని కీర్ గంగానదీకి సంభవించిన హఠాత్ వరదల కారణంగా ఉత్తర కాశీ జిల్లాలోని ధరాలీలో సహాయ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి పుష్కర్ ధామి వరద విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో బాధిత ప్రజలను కలుసుకుని వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

**బైట్ ... పుష్కర్ ధామి**

**NSD**

**PCC BC QUOTA:**

ఈనాడు BRS, BJP కలిసి పని చేస్తున్నాయని, అందుకే BRS జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాకు దిగకపోవడానికి కారణం ఇదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. BC కోటాకు రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా బిజెపి, కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నాయని కూడా ఆయన ఆరోపించారు.